Mission for Elimination of Poverty in Minicipal Areas (MEPMA)
Dept. of Municipal Administration & urban Development
Governament of Andhra Pradesh

శ్రీ పి. చిన్న తాతయ్య ,
మిషన్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ,
గుంటూరు- 522034.

అన్ని జిల్లాల పథక సంచాలకులు వారికి

లె.నెం . 4/ఎం.ఐ. ఎస్ . /2018-19, తేదీ: 07-04-2018

**విషయం:** మెప్మా - ఎం.ఐ.ఎస్ - డాక్యుమెంటేషన్ విభాగం- మెప్మావారు అధికారికంగా నిర్వహిస్తున్న డాక్యూమెంటేషన్ కు సంబంధించిన సమాచారం- సమర్పించుట గురించి.

***

అన్ని జిల్లాల పథక సంచలకులకు తెలియజేయడము ఏమనగా మెప్మా రాష్ట్ర కార్యాలయం నందు డాక్యుమెంటేషన్ విభాగం ఏర్పాటు చేయడమైనది. కావున అన్ని జిల్లాల పథక సంచాలకులు మీ పరిధి లో జరుగుతున్న కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్లు, వీడియోలను ప్రతి శనివారం తప్పనిసరిగా media@apmepma.gov.in మెయిల్ ఐడి ద్వారా మెప్మా ప్రధాన కార్యాలయమునకు పంపవలెను. ముఖ్యమైన కార్యక్రమాలు, ర్యాలీలకు హాజరయ్యే ప్రముఖుల ఫోటోలు, సక్సెస్ స్టోరీల ఫోటోలు పూర్తి స్పష్టతతో తీయాలి. ఇందుకు మంచి ఫోటోగ్రాఫర్ సహాయంతో ఫోటోలు తీయించాలి. ఇందుకు నెలకు రూ.1000/- AWFP IEC నుండి తీసుకోగలరు. నెలకు అయిదు సక్సెస్ స్టోరీలు, అయిదు ప్రముఖ కార్యక్రమాలు ఖచ్చితంగా పంపించవలెను.

పైన తెలిపినట్లుగా ప్రతి కార్యక్రమానికి సంబంధించి మీరు పంపించిన పూర్తి వివరాలు, ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్లు, వీడియోలను www.facebook.com/APMEPMA/ పేజీ మరియు మెప్మా వెబ్ సైట్(www.apmepma.gov.in) నందు పొందుపరచబడును. అలాగే సమాచారం లోని సక్సెస్ స్టోరీ లను మ్యాగజిన్ ప్రచురణకు మరియు ప్రచారసాధనకు ఉపయోగిస్తాము. కావున అన్ని జిల్లాల పథక సంచాలకులు, డి.పి.ఎం.యూ సిబ్బంది మరియు ఇతర మెప్మా సిబ్బంది పైన తెలిపిన ఫేస్ బుక్ లింక్ ను క్లిక్ చేసి మెప్మా పేజీ ని లైక్ చేయవలసిందిగా కోరుచున్నాము. అలాగే ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న అధికారులలో మీడియా రంగం నందు ఆసక్తి కలిగిన చురుకైన వారిలో ఒకరిని DPRO గా నియమించి జిల్లా ప్రధాన కార్యాలయంలో వారి వివరాలు, ఫోన్ నెంబరును మెప్మా ప్రధాన కార్యాలయంనకు సోమవారం (9-4-2018) సాయంత్రంలోగా media@apmepma.gov.in కు మెయిల్ చేయవలయును.

ఇట్లు,

మిషన్ డైరెక్టర్

7. 4. 2018